నవభూమి
www.navabhoomi.in
5 | హైదరాబాద్
శుక్రవారం
29 । ఆగస్టు । 2025

# ఉచిత విద్యుత్ పథకం బషీర్ బాగ్ విద్యుత్ అమరువీరుల ప్రాణత్యాగ ఫలితమే

**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 28:-**విద్యుత్ పోరాట అమరవీరుల వల్లనే నేడు ఉచిత విద్యుత్ ప్రజలు పొందుతూన్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఎంసీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య అన్నారు. బషీర్ బాగ్ విద్యుత్ పోరాటంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతు చలో హైదరాబాద్ బషీర్బాగ్ ముగ్గురు అమరవీరుల బలిదానాలతో నేటికీ పాలక ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంచకుండా ప్రజలందరికీ ఉచిత విద్యుత్తు అందిస్తున్నారని విద్యుత్ పోరాట అమరుల ప్రాణ త్యాగ ఫలితమేనన్నారు సమస్యలతో సతమవుతున్న ప్రజలు కదిలితే ఉద్యమం ఎలా ఉవ్వెత్తున ఎగిసిపడుతుందో చరిత్రలో నిలిచిన ఉద్యమమన్నారు. కేంద్ర ప్రభుత్వం మతోన్మాద కార్పోరేట్ విధానాలను కొనసాగిస్తుందని రాబోయే కాలంలో సరళీకరణ ఆర్థిక, మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలలో ప్రజలందరూ పెద్ద ఎత్తున ఉద్యమాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించక గ్రామాలలో అనేక రకాల సమస్యలు పేరుకుపోయాయని సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు నిర్మిస్తున్నామన్నారు. పాలకుల అవలంబించే ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ప్రజా పోరాటాలలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం జరిగే ఉద్యమంలో భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు నూకల జగదీష్ చంద్ర, ఎం.రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, గాదె పద్మమ్మ, సిపిఐ నాయకులు బిల్లా కనకయ్య, కాశిమ్, కిరణ్, పిల్లుట్ల సైదులు, కరీమున్నీసా, అరుణ, కోడిరెక్క మల్లయ్య, మాధవరెడ్డి, కన్నేకంటి రామకృష్ణ ఉదయ్, పద్మ, మౌనిక, శమిమ్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# హిందు బంధువులకు గణేష్ విగ్రహం అందించి మత సామరస్యాన్ని చాటుకున్న అలీం



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 28:-** మిర్యాలగూడ పట్టణం ఇస్లాం పురం 47వ వార్డు కుండలబజారు లో హిందూ బంధువులకు నవరాత్రుల్లో భాగంగా గణేష్ విగ్రహాన్ని ఇప్పిస్తానని చెప్పి మాట నిలబెట్టుకుని మత సామరస్యాన్ని వార్డు కాంగ్రెస్ ఇంచార్జి ఎం.ఎ.అలీం చాటారు. సబ్కా మాలిక్ ఏక్ హై అనే నినాదాన్ని నమ్మే వ్యక్తులలో ఎవరైనా ముందున్నారంటే, ఆ విషయంలో మొదటి వ్యక్తినన్నారు. ఇస్లాంపురం 47వ వార్డు హిందూ బంధువులకు వినాయక చవితి వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబాలకు అలాగే బంధుమిత్రులకు అష్ట ఐశ్వర్యాలు భోగభాగ్యాలు ఆయురారోగ్యాలు వరసిద్ధి వినాయకుడు సిద్ధింప చేయాలని కోరారు.

# ఘనంగా వినాయక చతుర్థి

## పూజలు నిర్వహిస్తున్న నేతాజీ యువజన సంఘం సభ్యులు





**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 27:** వినాయక చతుర్థిని పురస్కరించుకుని మండల ,పట్టణ వ్యాప్తంగా వాడ వాడనా గణేష్ మండపాలు ఏర్పాటు చేసి గణ నాథులను కొలువ తీర్చారు. ఈ సందర్భంగా పురపాలక కేంద్రంలోని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఘన నాథుడు వద్ద సంస్థ సభ్యులు ఘనంగా పూజలు నిర్వహించారు. పట్టణంలోని 101 యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విశ్వరూపం గణేశుడు భారీ కాయంతో ఆకట్టుకోగా, యువజన జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుడికి 40 కిలోల మహా మహా ప్రసాద లడ్డును ఏర్పాటు చేశారు. గాంధీ నగర్ గణేష్ మండపం వద్ద లాల్బాగ్ రాజా రూపంలో గణేశుడు ఆకట్టుకున్న. టై అండ్ డై అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడి వద్ద అధ్యక్షుడు భారత లవ కుమార్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి వాడలో వినాయకుని వద్ద భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# శారదా సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు పంపిణీ




**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 27:** పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్‌లో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం శారద సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాలలోని 70 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాతా శారదమ్మ విద్యార్థులకు డ్రస్సులను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు .అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉన్నతంగా విద్యను అభ్యసించే విధంగా శారద సేవ ట్రస్ట్ తమవంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పంతులు మధుబాబు, శ్రీలక్ష్మి, సుకుమా, సుభాష్, చంద్రబోస్ ,లక్ష్మి ,రేణుక, పల్లవి ,తదితరులు పాల్గొన్నారు.

# అడవిదేవులపల్లి మండల ముసాయిదా ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శన

**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 28:-** రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం గ్రామ పంచాయతీల వార్డ్ ల వారిగా డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ లీస్ట్ ను అడవిదేవులపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఓటర్ లీస్ట్ గ్రామపంచాయతీలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉన్నవన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల వారిగా డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల వివరాలను మండల ప్రజా పరిషత్ కార్యాయం, పంచాయతీలలో నోటిస్ బోర్డులపై పెట్టామన్నారు. పరిశీలించి 30వరకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే సమర్పించాలని కోరారు.



## యూరియా సక్రమంగా అందించాలని

# సబ్ కలెక్టరేట్ ముందు రైతుసంఘం, సిపిఐ ధర్నా



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 28:-** రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ ముందు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ధర్నా నిర్వహించి ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల యూరియా ఇప్పటివరకు సరిపడా ఇవ్వనందున రైతులు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారన్నారు రైతులు వరి నాటు వేసిన 20 రోజులకే యూరియా చల్ల వలసిన ఉన్న 25 రోజుల నుండి 30 రోజులు కావస్తున్నా యూరియా చల్లక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. యూరియా చల్లనందున పొలాల ఎదుగుదల లేదన్నారు. గ్రామాలలో పిఎసిఎస్ ల ద్వారా సరిపడా యూరియా రాక రైతులు గంటల తరబడి క్యూలో నిలబడిన ఒక్కొక్క రైతుకు 2 బస్తాల చొప్పున ఇస్తున్నారన్నారు. యూరియా వరి పొలంలో చల్లడానికే పనికి వస్తుంది తప్ప దానిని రైతులు దేనికి ఉపయోగించరాదన్నారు రైతులకు యూరియా ఎంత అవసరమైతే అంతా రైతులకు బేషరతుగా ఇవ్వాలన్నారు. రైతులు నానా తంటాలు పడి వరి నాట్లు వేసుకుంటే కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరా చేయడంలో కాలయాపన చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నడూ యూరియా కొరత సృష్టించలేదని, కావాలని కేంద్ర ప్రభుత్వం యూరియా కొరత సృష్టించి రాష్ట్ర ప్రభుత్వం మీద నెట్టే వైఖరుల మధ్య రైతులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వాలు రైతుల ప్రయోజనం కోరినట్లు యుద్ధప్రాతిపదికపై యూరియా తెప్పించి అందించాలన్నారు ధర్నాలో రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు ఎర్రబోతు పద్మ సిపిఐ మండల కార్యదర్శి అంజన్నపల్లి రామలింగం ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సయీద్ దామరచర్ల మండల పార్టీ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి ఎస్కే షమీం, సమితి సభ్యులు గువ్వల మట్టయ్య, మందడి కృష్ణారెడ్డి, రామలింగయ్య, వెంకటనారాయణ, బుచ్చిబాబు, నాగేందర్ పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు










**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 28:-** మిర్యాలగూడ డివిజన్ లో వినాయక చవితి పండగ ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా బుధవారం ప్రారంభమయ్యాయి. పట్టణం, గ్రామాల్లో ప్రతి వీధిలో గణేష్ మండపాలు వెలిసాయి. కొన్ని చోట్ల విగ్రహాల తయారు, అమ్మకం కేంద్రాల నుండి మేళతాళాలతో విగ్రహాలు తీసుకువచ్చి, కొంతమంది మంగళవారం నాడే తీసుకు వచ్చి ప్రతిష్టహించారు. అడుగు నుండి 30 అడుగుల ఎత్తున్న ఉన విగ్రహాలు రకరకాలుగా చిత్రించినవి, ఛత్రపతి శివాజీ వినాయకుని ముందు నిల్చున్నట్టు తయారు చేశారు. చిన్నవి ఒక అడుగు నుండి 5, 10, 15, 20 అడుగుల విగ్రహాలను 300 రూపాయల నుండి రూ.40,000ల ధరలకు విక్రయించారు. గత కొన్ని సంవత్సరాలుగా తయారిదారులైన రాజస్థాన్ రాష్ట్రనికి చెందిన విక్రయించగా ఈ ఏడాది స్థానిక సిక్కులే అమ్మకాలు చేశారు. పట్టణంలోని ఈదులగూడలోసుమారు 20 అడుగుల ఎత్తైన వినాయకుడిని ఏర్పాటు చేసి పూజలు చేశారు. అదేవిధంగా వినాయక చవితి సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాలు, వార్డులలో సిద్దివినాయకులను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు సమర్పించారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ సొంత తండాలో గణేష్ ఉత్సవాలలో పాల్గొని తండా, రాష్ట్ర ప్రజలు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని గణనాథుడికి ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీతారాం, మత్రు, రామవత్ సైదా, రవి, మత్రు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆయా మండపాల్లో డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు, హిందు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, కొమ్మన నాగలక్ష్మి, వంగాల నిరంజన్ రెడ్డి, పాతూరి ప్రసాద్, మునిసిపల్ మాజీ చైర్మన్లు తిరునగరు భార్గవ్, నాగలక్ష్మి, గుడిపాటి సైదులుబాబు, అంగన్వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతిలు పాల్గొన్నారు.

# విద్యుత్ అమరవీరులు ఆదర్శ మూర్తులు



**నేరేడుచర్ల ఆగస్టు28 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం 2000 సంవత్సరంలో పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని చేసిన పోరాటంలో బషీర్ బాగ్ కాల్పుల్లో వీర మరణం పొందిన రామకృష్ణ,విష్ణువర్ధన్ రెడ్డి,బాల స్వామి లు ఆదర్శ మూర్తులని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ధూళిపాళ ధనంజయ నాయుడు అన్నారు. గురువారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో విద్యుత్ అమరవీరులకు కొవ్వొత్తులను వెలిగించి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగిన విద్యుత్ పోరాటం ఫలితంగా విద్యుత్తు ప్రైవేటు పరం కాకుండా ఆగిపోయినదని, విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు ఏ ప్రభుత్వానికి కూడా నేటికీ ధైర్యం చాలడం లేదని మహోన్నతమైన పోరాటం వల్ల నాటి నియంత ప్రభుత్వం గద్దె దిగిందని తిరిగి మళ్ళీ ఆ పార్టీ తెలంగాణలో పుంజుకో లేకుండా ఉప్పుగల్లు కు కూడా లేకుండా పోయిందని, రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి బాలస్వామి మరణం వృధా కాలేదని ఆయన అన్నారు నేడు కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం కూడా ఈ దేశంలో కమ్యూనిస్టులు లేకుండా చేస్తామని వృధా ప్రకటనలు చేస్తున్నారని నాజీ నియంత హిట్లర్ అంతటివాడు కమ్యూనిస్టు పార్టీకి ఎదురు నిలబడలేక చివరకు ఆత్మహత్య చేసుకున్నాడనేది చరిత్ర చెబుతున్న సత్యం అని కమ్యూనిజం అనేది సమాజంలో అంతర్భాగవని మానవ మనుగడ ఈ భూమండలంలో ఉన్నత కాలం కమ్యూనిజం బ్రతికే ఉంటుందని అనేక పార్టీలు ఈ దేశంలో ఈ రాష్ట్రంలో మఘ లో పుట్టి పుబలో మాయమయ్యా అని ఆయన అన్నారు కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ నేరేడుచర్ల పట్టణ ఏఐవైఎఫ్ అధ్యక్షుడు పరికె భరత్ ఏఐఎస్ఎఫ్ నాయకుడు డి ఎన్ చక్రవర్తి పాల్గొన్నారు

# ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి



**సిరిసిల్ల ఆగస్టు 28 నవభూమి బ్యూరో:** రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో ప్రాణం ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు.బోయినపల్లి మండలంలోని మధ్య మానేరు రిజర్వాయర్ వద్ద మానేరు జలాలకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు వద్దకు చేరుకొని ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో రా తీశారు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీటిమట్టం ఎంత ఉందో నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రాజెక్టులోకి సిరిసిల్ల మానేరు వాగు, వేములవాడ మూలవాగు నుంచి, ఎస్ఆర్ఎస్పీ, వరద కాలువ నుంచి వరద ప్రవాహం వస్తుంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 27. 5టీఎంసీలు కాగా, 21.5 టీఎంసీలు నీరు ఉందని, 75 వేల క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో గా వస్తుందని, ఔట్ ఫ్లో 57 వేల క్యూసెక్కులు ఉందని అధికారులు కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. నీటి మట్టాన్ని పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టు నుంచి నీటి విడుదల చేసిన చేస్తున్న సమయంలో ప్రజలను రైతులను అప్రమత్తంగా ఉండేలా ఎప్పటికప్పుడు సూచనలు చేయాలని ఆదేశించారు. ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన రైతులను సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ హెలికాప్టర్ ద్వారా క్షేమంగా గమ్యం చేర్చారని వివరించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బిగితే దగ్గరుండి ముమ్మర చర్యలు చేపట్టారని పేర్కొన్నారు ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు.కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఈ ఈ కిషోర్, డీఈలు శ్రీనివాస్, అంజయ్య, ఇంచార్జ్ తహసిల్దార్ భూపేష్ ఎంపీడీవో జయశిలా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అభినవ యూత్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ

**భూదాన్‌పోచంపల్లి నవభూమి** ప్రతినిధి ఆగస్టు 27:పురపాలక కేంద్రంలో వినాయక చవితి పురస్కరించుకొని అభినవ యువత ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా స్వామి దేవాలయంలో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భక్తాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ కడవేరు వెంకటేశం, మార్కండేయ స్వామి దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ హాజరై మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జోగు రవీందర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా ఈకో ఫ్రెండ్లీ గణేశులు ప్రతి చోట స్థాపించాలని ఉద్దేశంతో సంస్థ గత ఐదు ఆరు సంవత్సరాలుగా మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఆయన తెలిపారు రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు సంస్థ నిర్వహిస్తుందని అన్నారు .ఈ కార్యక్రమంలో వీరితోపాటు ప్రధాన కార్యదర్శి వేముల నరేష్, సహాయ కార్యదర్శి మహేశ్వరం ప్రసాద్, కోశాధికారి వల్లాల బాలరాజు, సహాయ కోశాధికారి కొయ్యడ లింగస్వామి, సంస్కృతిక కార్యదర్శి గుండు శ్రీధర్, బిజ్జా బాలకృష్ణ, క్రీడల కార్యదర్శి సిద్దుల దయాకర్ ,గుజ్జ పద్మ ఋషి కార్యవర్గ సభ్యులు వర్గాల గణేష్ కుమార్, గంజినరసింహ జోగు లక్ష్మీనారాయణ, చిట్టిపోలు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు చేపట్టిన లావణ్య





**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 28:-**మిర్యాలగూడ కోర్టు సముదాయంలో మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా ఎం.లావణ్యరాణి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ, కార్యదర్శి అలుగుబెల్లి భూపతి రెడ్డి పుష్ప గుచ్ఛాలంధించి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సుండి శ్రీనివాస్, ట్రెజరర్ గొడ్డేటి సాయి కుమార్ యాదవ్, కొంకా వెంకన్న, గంగభవాని, కర్ణం లింగయ్య, బాలునాయక్‌లున్నారు. అదేవిధంగా జడ్జి లావణ్యరాణి భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కోర్టు సూపరింటెండెంట్ మెండు విద్యాసాగర్ రెడ్డి పుష్ప గుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సిబ్బంది రవి, కిరణ్, వేళంగిని, సౌందర్య, మౌనిక, కమలాకర్, సుగుణమ్మ, రామకృష్ణ, నిర్మల, పారిజాత పాల్గొన్నారు. నెల క్రితం వరకు ప్రథమ అదనపు జూనియర్ సివిల్ జడ్జి బిఎస్ఎన్ సుమాబాల గుంటూరు జిల్లా బాపట్లకు బదిలీ కావడంతో ఆమె స్థానంలో లావణ్య వచ్చారు.

# హౌసింగ్ బోర్డు కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 28:-** పట్టణంలోనీ హౌసింగ్ బోర్డు కాలనీలో మౌలిక వసతులు కల్పించాలనీ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో సిపిఎం ఆధ్వర్యంలో అధ్యయన సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని గుంతలలో వర్షపు నీరు నిలిచాయన్నారు రు. దీంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని మురికి నీరంత రోడ్లపై వచ్చి చేరుతుందన్నారు. రాత్రి వేళ వీధిదీపాలు వెలగడం లేదని అంధకారంలో కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎంతోమంది పేదలు పెన్షన్ అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి మణుల అరుణ, నాయకులు కరిమున్నిసా, మణెమ్మ, మున్నీ, వెంకట్ రెడ్డి, ప్రమీల పాల్గొన్నారు.

# డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా

**నేరేడుచర్ల ఆగస్టు28 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా పాలకీడు మండల ప్రజాపరిషత్ కార్యాలయం, పాలకీడులో అన్ని గ్రామ పంచాయతీల నందు వార్డ్ వారీగా డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితానే ప్రచురించడం జరిగింది డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రకారం మండలంలో మొత్తం: 21468( పురుషులు : 10358, స్త్రీలు : 11110) ఓటర్లు డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితా ప్రకారం మండలంలోని 186 వార్డులకు గాను 186 పోలింగ్ స్టేషన్స్ ని గుర్తించడం జరిగినది.



# మండల పరిషత్, గ్రామ పంచాయితీల్లో నోటీసు బోర్డుపై ముసాయిదా ఓటర్ల జాబితా పోలింగ్ కేంద్రాల సమాచారం



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 28:-** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 షెడ్యూల్ విడుదల నేపథ్యంలో గురువారం మిర్యాలగూడ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో, మండల పరిషత్ కార్యాలయంలో ముసాయిదా ఓటర్ల జాబితాను పోలింగ్ కేంద్రాల సమాచారాన్ని ప్రదర్శించినట్లు మిర్యాల ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ తెలిపారు. మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని మిర్యాలగూడ మండలంలో 65 అసెంబ్లీ పార్ట్ లోని 46 గ్రామపంచాయతీలలో 394 వార్డులలో 55,180 ఓటర్లతో ఓటర్ల జాబితాను గ్రామపంచాయతీలలో, మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో నోటీసు బోర్డు పైన ఓటర్ల ముసాయిదా జాబితా ప్రదర్శించామని తెలిపారు. అదేవిధంగా 46 గ్రామపంచాయతీలకు వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీలో దుర్గా నగర్, సీత్యాతాండలో, నాన్యతాండ 48 ప్రదేశాలలో 394 పోలింగ్ బూతులు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా మండల ప్రజా పరిషత్తు కార్యాలయం నోటీసు బోర్డుపై పెట్టామన్నారు.మండల స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈనెల 30న పోలింగ్ స్టేషన్స్ ఏర్పాట్లు, ఓటర్ల జాబితా పైన సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ తెలిపారు. మండల రాజకీయ పార్టీల ప్రతినిధులుసమావేశానికి విధిగా హాజరు కావాలన్నారు. ఈనెల 28 నుంచి ఈనెల 30వరకు పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లు, ఓటర్ల జాబితాపై ఏమైనా క్లైమ్స్, అభ్యంతరాలుంటే వ్రాతపూర్వకంగా తెలపాలన్నారు. ఈనెల 31న క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, సూచనలు పరిష్కరించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 2న జాబితా జిల్లా ఎన్నికల అధికారులచే ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురణ చేస్తారన్నారు.

## పండుగనాడు విషాదం

### వినాయక మండపంపై నుండి జారిపడి వ్యక్తి మృతి



**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 27:** పండుగనాడు నాలుగు డబ్బులు వస్తాయని వినాయక మండప కూలి పనికి అని వెళ్తే మృత్యువు ఆ ఇంట పూర్తిగా విషాదం నింపిన సంఘటన పురపాలక కేంద్రంలోని లక్ష్మణ్ నగర్ కాలనీలో చోటుచేసుకుంది. ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం స్థానిక అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన పోతగళ్ల సత్యనారాయణ 38 తన స్నేహితులు గురు కృష్ణ, పెద్దల శ్రీనివాస్ తో కలిసి లక్ష్మన్నగర్ కాలనీలో గల విజేత యూత్ క్లబ్ నిర్వహిస్తున్న గణేష్ మండప నిర్మాణం పై కప్పు వేద్దామని మంగళవారం సాయంత్రం కూలి మాట్లాడుకున్నారు. కాగా బుధవారం ఉదయం వర్షం పడుతున్న సమయంలో మండపం పై కవర్ వేద్దామని సత్యనారాయణ మండపం పైకి కవర్ వేస్తుండగా ఒక్కసారిగా కింద పడడంతో తలకు తీవ్ర గాయం కావడంతో సత్యనారాయణ అక్కడికక్కడే స్పృహ కోల్పోయాడు. వెంటనే అంబులెన్స్‌లో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే సత్యనారాయణ మృతి చెందాడు. కాగా ఇతనికి భార్య శ్రీలత ఇద్దరు కుమారులు ఉన్నారు. కూలి పనికొచ్చి మృతి చెందాడని తెలుసుకున్న దళిత సంఘాల నాయకులు మండప నిర్వాహకుల వద్దకు చేరుకున్నారు ఈ నేపథ్యంలో కుటుంబానికి తగిన న్యాయం చేయాలని ధర్నా కార్యక్రమం నిర్వహించడంతో ఇరువురు ఒప్పందంతో పిల్లల ఇద్దరిపై ఫిక్స్ డిపాజిట్ 4 లక్షలు చెల్లిస్తానని చెప్పడంతో సమస్య సద్దుమనింది.మృతదేహానికి పంచనామా నిర్వహి ంచి మృతుడి పోస్టార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు గురువారం అంత్యక్రియలు నిర్వహించారు.

## తాటి బెల్లం కాఫీ, టీ స్టాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 28:-** మిర్యాలగూడ పట్టణంలోని కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై మధురై తాటిబెల్లం కాఫీ, టీ స్టాల్‌ను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డి.స్కైలాబ్ నాయక్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుచికర, ఆరోగ్యకర తాటిబెల్లం కాఫి, టీ పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడు, యజమాని పాతులోతు రంగాను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, కాంతరెడ్డి, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్రెడ్డి, కొమ్ము శ్రీను, రుణాల్ రెడ్డి, మాజీ ఎంపిపి నందిని రవితేజ, రవినాయక్, నాగు నాయక్, దాస్య, శ్రీహరి, రవీందర్, పకిరా, రవీందర్, అశోక్ నాయక్, హము, బిక్షం, శివుడు, మంగత, మత్రు, సైదా, అంజి, రవి, తులశ్య, శ్రీరామ్ పాల్గొన్నారు.

## ఎన్‌ఎఫ్‌బిఎస్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలి





**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 28:-** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె శాలిగౌరారం ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిక సందర్శించి జాతీయ కుటుంబ ప్రయోజనం కింద వచ్చిన దరఖాస్తుల వివరాలను ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, తహసిల్దారు ఎండి.జమీరుద్దీన్ లను అడిగి తెలుసుకున్నారు. కాగా ఏప్రిల్ 1,2017 నుండి మండలంలో 176 మరణాలు సంభవించగా, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద 73 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 23 దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగిందని తహసిల్దార్%జూ% జిల్లా కలెక్టర్ కు వివరించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద లబ్ధిదారులకు మేలు చేకూర్చేందుకుగాను దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియలను వేగవంతం చేసి శనివారంలోగా ఆర్డిఓ ద్వారా ఆన్లైన్ లో పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీల తుది ఓటర్ జాబితా ప్రచురణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలను ఎంపీడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శాలి గౌరారం నుండి ఊట్కూరు వెళ్లే రహదారిలో లో లెవెల్ కాజ్ వేపై నీరు ప్రవహిస్తుండగా పరిశీలించారు. అలాగే ఉట్కూరు నుండి బండమీదిగూడెం వెళ్లే రహదారి వద్ద కూడా రోడ్డుపై నీరు ప్రవహిస్తున్నదని తెలుసుకొని పరిశీలించి పరిస్థితిపై నివేదిక సమర్పించాలని తహసిల్దారు, ఎంపీడీఓలను ఆదేశించారు.

## పశువులకు వ్యాధి నిరోధిక టీకాలు

**శంకర్పల్లి నవభూమి ఆగస్టు 28:** శంకర్పల్లి మండలం పరిధిలో ఉన్న గ్రామాల్లో పశువులకు మేకలకు గొర్రెలకు నీళ్ల నీళ్ల కాటు పశువులకు వ్యాధి సోకకుండా నిరోధించడానికి టీకాలు ఇచ్చామని అవకాశాన్ని మడల పరిధిలో ఉన్న గ్రామంలో రైతులు ఒక అవకాశాలు వినియోగించుకోవాలని పశువైద్యాధికారి శ్రావణి తెలిపారు

# కలెక్టర్, ఎస్పీ గ్రేట్ ఆఫీసర్స్

అభినందించిన కేంద్ర మంత్రి





**సిరిసిల్ల ఆగస్టు 28 నవభూమి బ్యూరో:** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పర్యవేక్షణ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, అధికార యంత్రాంగం ముమ్మర చర్యలు గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న వారిని దగ్గరుండి పర్యవేక్షించి.. క్షేమంగా తరలించారు. ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన వారిని క్షేమంగా ఇంటికి తరలించే వరకు విశేష సేవలు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే గ్రేట్ ఆఫీసర్స్ అని కొనియాడి, వారికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టు అవతలి వైపు పశువులను మేపేందుకు వెళ్లిన రైతులు జంగం స్వామి, పిట్ల స్వామి, పిట్ల మహేష్, పిట్ల నర్సింలు, ధ్యానబోయిన స్వామి, మరో ఇద్దరు బిసే ప్రదీప్,బిసే ఛాయా అక్కడే చిక్కుకుపోగా, కలెక్టర్, ఎస్పీ సహాయక చర్యలను ముమ్మరం చేశారు. చిక్కుకున్న వారికి ఆహార సదుపాయం కల్పించారు.ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా..ప్రాజెక్ట్ వద్ద చిక్కుకుపోయిన వారిని హకీంపేటలోనే సైనిక హెలికాప్టర్లు చేరుకొని క్షేమంగా గమ్యం చేర్చారు.ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన వారి పరిస్థితి పై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎప్పటికప్పుడు ఆరా తీశారు. వారికి సహాయం అందించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. గురువారం ఉదయమే ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేరుకొని క్షేమంగా చేరుకున్న వారిని పరామర్శించారు.క్షేమంగా ఇంటికి..ప్రాజెక్ట్ వద్ద చిక్కుకుపోయి ఇబ్బంది పడుతున్నారనే విషయం తెలుసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే అక్కడికి చేరుకున్నారు. బుధవారం మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి 2 గంటల వరకు అక్కడే ఉన్నారు. లింగన్నపేట లో వాగులో చిక్కుకుపోయిన ప్రవీణ్ ను క్షేమంగా ఒడ్డుకు చేర్చే వరకు కలెక్టర్, ఎస్పీ దగ్గరుండి పర్యవేక్షించి.. ఎన్డీఆర్ ఎఫ్ బృందానికి సలహాలు సూచనలు అందించారు. గురువారం ఉదయమే మళ్లీ ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్దకు కలెక్టర్, ఎస్పీ చేరుకొని పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనించారు. ప్రాజెక్టులో నీటి మట్టం, ఎగువ నుంచి ఎంత వస్తుందని ఆరా తీస్తూ.. ప్రాజెక్ట్ వద్ద చిక్కుకుపోయిన వారికి మనోధైర్యం కల్పించారు. ఏడుగురు క్షేమంగా గమ్యం చేరుకోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఘటన విషయం తెలిసి దగ్గరుండి అందరిని క్షేమంగా తరలించడంలో విశేష కృషి చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే గ్రేట్ ఆఫీసర్స్ అని, వారికి అధికార యంత్రాంగాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేకంగా అభినందించారు.

## సింగరేణి ఉద్యోగులకు

# 35% లాభాల వాటా చెల్లించాలి







**రామగిరి, ఆగస్టు 28 (నవభూమి న్యూస్):** సింగరేణి ఉద్యోగులకు 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలపై 35% వాటా చెల్లించాలని మరియు పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో రామగుండం డివిజన్ 3 ఏరియాలోని అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్లలో నల్ల బ్యాడ్జీలు ధరింపచేసి మేనేజర్లకు ఇంజనీర్లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి సాంబయ్య మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటియుసి మరియు ప్రభుత్వ సంఘం ఐఎన్టీయూసీ కార్మికులకు ఇచ్చిన హామీల అమలులో విఫలం చెందాయని అన్నారు. నిత్యం కార్మికుల కోసం పనిచేసే టీబీజీకేఎస్ మరొకసారి కార్మిక హక్కుల రక్షణకు కొత్త హక్కుల సాధనకు పెండింగ్ హక్కుల పరిష్కారం దిశగా దశలవారి పోరాటం చేపట్టిందని అందులో భాగంగా గురువారం నల్ల బ్యాడ్జీలతో వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. శుక్రవారం జనరల్ మేనేజర్లకు వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందని సెప్టెంబర్ రెండవ తేదీన కొత్తగూడెంలో ధర్నా నిర్వహించి సమస్యల సాధనకు కృషి చేయడం జరుగుతుంది అన్నారు. గురువారం ఓసిపి టు లో వేముల రవిశంకర్, దేవ శ్రీనివాస్ పాశం శ్రీనివాస్ రెడ్డి, అడ్ర్యాల లాంగ్ వాల్ ప్రాజెక్టులో వివి గౌడ్, గొర్రె క్రాంతి కుమార్, పూసాల శేఖర్, సెక్యూరిటీ డిపార్ట్మెంట్లో ఈసంపల్లి రమేష్, దేవరకొండ తిరుపతి, పొన్నం సదానందం, జిఎం ఆఫీసులో ఎండి షరీఫ్, స్వామి, వీరితోపాటు నాయకులు దాసరి మల్లేష్, చిప్ప సురేష్, గండి శ్రీనివాస్ గౌడ్, బొడ్డు వినయ్, కొప్పుల సురేష్, గట్టు శ్రీనివాస్, వెంకటేష్, సంతోష్, కలగూర నితిన్, శివశంకర్, కొత్తపెల్లి సదానందం, పలకపాటి రామయ్య, హరికిరణ్, కాసర్ల తిరుపతి, పోతరాజు శ్రీనివాస్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో

# జనగామ జిల్లాకు 2వ స్థానం






**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(28)** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో జనగామ జిల్లాకు రెండవ స్థానం సాధించిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కొనియాడారు.నిరుపేదలకు సొంత ఇళ్లను అందించేలక్ష్యంతో అమలు చేస్తోన్న ఇందిరమ్మఇళ్లనిర్మాణాలు జిల్లాలో వేగవంతంగా జరిగేలా ప్రజాప్రతినిధులు అధికారులు కృషి చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.మొదటి విడతలో 71 శాతం రెండవవిడతలో 86శాతం గ్రౌండింగ్ పూర్తైన%శీ%దున ఈనెలలో రాష్ట్ర స్థాయిలో జనగామ జిల్లాకు రెండవ స్థానం దక్కినదన్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి వచ్చిన ప్రశ%శీ%సా పత్రం,ల్యాప్ టాప్ను గురువారం కలెక్టరేట్ ఛాంబర్లో పీడీ హౌసింగ్ మాత్రు నాయక్కు కలెక్టర్ చేతులమీదుగా అందచేశారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మంజూరు అయిన ఇందిరమ్మఇళ్లనిర్మాణాలు త్వరగా పూర్తి చేసి మన జిల్లాను రాష్ట్ర స్థాయిలో మంచి స్థానంలో నిలబెట్టేందుకు ప్రజాప్రతినిధులు, మండల స్పెషల్ అధికారులు, హౌసింగ్ శాఖ, మున్సిపల్ మిషనర్లు,ఎంపీడీఓలు,ఇంజ నీరింగ్లు ఎంపీవో, పంచాయతీ అధికారులు కృషి చేసారన్నారు క్షేత్ర స్థాయిలో అధికారులు నిర్మాణాల్లోని ఇందిరమ్మ ఇళ్లను ఎప్పటికప్పుడు సందర్శించి లబ్ధిదారులతో నిరంతరం మాట్లాడుతూ, ఇసుక, మొరం తదితర సామాగ్రి నిర్ణిత ధరలకు అందేలా పర్యవేక్షణచేస్తున్నారని తెలిపారు.జిల్లాలోమొత్తంమొదటి విడతలో 716ఇల్లుమంజూరుకాగా 479 గ్రౌండింగయ్యాయని, రెండవ విడతలో 5282 ఇల్లు మంజూరు అవ్వగా 4341 గ్రౌండింగ్ దశలో ఉన్నాయన్నారు.ఇందులో 2693 బెస్మెంట్ లెవల్లో గోడలదశలో 432 స్లాబ్స్ స్థాయికి 187దశకు చేరు కున్నాయన్నారు.ఇందుకు గాను 34.98 కోట్లరూపాయలు లబ్ధి దారుల ఖాతాలోకి ప్రభుత్వంజమ చేసిందన్నారు. మిగతాఇళ్ళుకూడా త్వరగా పూర్తి అయ్యేలా ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ చేయాలనీ.ఇందుకు లబ్ధిదారులు కూడా సహకరించి. జిల్లాకు మంచి పేరు రావడానికి కృషి చేయాలన్నారు.ఈకార్యక్రమంలో హౌసి%శీ%గ్ శాఖ స్టేషన్ ఘనపూర్,పాలకుర్తి నియోజకవర్గాల డిఈ,చంద్రశేఖర్ జనగామ నియోజక వర్గ డిఈ బజరంగ్ లాల్‌లు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్‌పై అభ్యంతరాలు ఉంటే తెలుపండి

**కాటారం,ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామపంచాయతీ ముసాయిదా ఓటర్ల జాబితా వార్డుల వారీగా ప్రచురించడం జరిగిందని,మండల కార్యాలయంలో



కూడా పోలింగ్ కేంద్రాల ముసాయిదా ప్రచురించడం జరిగిందని కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు,మండల పంచాయతీ అధికారి వీరస్వామి లు ఒక ప్రకటనలో తెలియ జేసారు.జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 28 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు సంబంధిత పంచాయతీ కార్యదర్శి లేదా మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు తెలియ పరచాలని,ఈ నెల 31 వ తేదీ వరకు అభ్యంతరాలను పరిశీలించి సెప్టెంబర్ 2 వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అడ్డూరి బాబు,మండల పంచాయతీ అధికారి వీరస్వామి,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సిఐ రాజశేఖర్



**పెన్‌పహాడ్ ఆగస్ట్ 28(నవభూమి):** మండల కేంద్రంలోని సీతరాంపురం బస్టాండ్ వద్ద దుర్గ భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధునికి సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు సిఐ రాజశేఖర్ ని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని, తలపెట్టిన కార్యాలు నిర్విఘ్నంగా సాగాలని సీఐ ఆకాంక్షించారు. వినాయక మండపాలు, ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని వాటిలో ముఖ్యంగా మైక్‌ల వాడకంలో సౌండ్ లెవెల్స్ నియంత్రించడం,ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు చేయడం, వర్షాలను దృష్టిలో ఉంచుకొని మండపాలను బలంగా నిర్మించడం వంటివి పాటించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాములు,పోలీస్ సిబ్బంది ప్రవీణ్, శ్రీను, రవి నాయక్, ఉత్సవ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూం సేవలు వినియోగించుకోవాలి :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**24/7అందుబాటులో..వివిధ శాఖల అధికారులు**

**ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు**

**వరద, వర్షం ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు**

**కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 233 1495**

**కంట్రోల్ రూమ్ వాట్సాప్ సెల్ నెంబర్ 9398684240**

**సిరిసిల్ల ఆగస్టు 28 నవభూమి బ్యూరో:**తెలంగాణా రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గతంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సేవలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖలను అప్రమత్తం చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలలో లో లెవెల్ కాజ్ వే ల వద్ద అప్రమత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వ్యవసాయ, హెల్త్, పి.ఆర్, మిషన్ భగీరథ ఇతర శాఖల అధికారులు కంట్రోల్ రూంలో సేవలు అందిస్తున్నారని తెలిపారు.వివిధ అధికారులు అందుబాటులో ఉండి, వర్షాలు, వరదలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు తగిన సమాచారం అందిస్తారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని, వరద ప్రభావిత ప్రజలకు సహాయం చేసేలా సేవలు అందిస్తారు. 24 గంటలు ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు టోల్ ఫ్రీ నెంబర్ 1800 233 1495, వాట్సాప్ సెల్ నెంబర్ 9398684240 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజలకు సూచించారు.జిల్లా, మండల స్థాయి అధికారులు తమ, తమ హెడ్ క్వార్టర్స్ , క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రా వద్దని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.



## వరదనీటిలో చిక్కుకున్న రైతుల పేర్లు

**సిరిసిల్ల ఆగస్టు 28 నవభూమి బ్యూరో:**1. జంగం స్వామి 2. పిట్ల స్వామి 3. పిట్ల మహేష్ 4. పిట్ల నర్సింలు 5. ధ్యానబోయిన స్వామి 6. బిసే ప్రదీప్ 7. బిసే ఛాయా వరద నీటిలో చిక్కుకున్న వారు క్షేమం

## వడ్డే వెంకటమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ మండల నాయకులు

**ముంత మల్లయ్య యాదవ్**

**వీపనగండ్ల ఆగస్టు 29 నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రంలో గత కొంత రోజులుగా అనారోగ్యమును బాధపడుతున్న వడ్డే వెంకటమ్మ గురువారం మృతి చెందిన సంగతి తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు ముంత మల్లయ్య యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు.అలాగే వడ్డే వెంకటమ్మకు ఇద్దరు కొడుకులు వివిధ ప్రమాదంలో మృతి చెందారు.ఆ కుటుంబానికి తీరని ఆవేదన మిగిలింది, అలాగే మృతురాలు కుటుంబానికి అండగుంటామని మనో ధైర్యం కల్పించిన బిఆర్ఎస్వి యువ నాయకులు ముంత శివ, మృతి చెందిన వడ్డే వెంకటమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.



నవభూమి
www.navabhoomi.in
8
హైదరాబాద్
శుక్రవారం
29 ఆగస్టు 2025

# ఘనంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ వేడుకలు




**కాటారం,ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ఇబ్రాహీంపల్లి గ్రామంలో గురువారం రోజున వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘ మైన వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భవించి 18 సంవత్సరాలు కావస్తున్న తరుణంలో వికలాంగుల హక్కుల కోసం వారికి సమాజంలో జరుగుతున్న అసమానతల కోసం ఎమ్మార్పీఎస్ వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసిందని అన్నారు. వికలాంగులకు గుర్తింపు తీసుకురావడం అంటే ఎంతో గొప్ప విశేషమని దీనికి కారణమైన గౌరవం మందకృష్ణ మాదిగ వికలాంగుల కోసం నిరంతరం పోరాటం చేయడం ద్వారానే వారికి సమాజంలో విలువైన జీవనం కొనసాగుతుందని, మందకృష్ణ మాదిగ చొరవ తోనే ఎన్నో విజయాలు సాధించిన వికలాంగులు సమాజం మందకృష్ణ మాదిగ కే ఈ గౌరవం దక్కుతుందని వికలాంగులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ, వికలాంగుల మండల అధ్యక్షులు గోగు రవీందర్, టౌన్ ప్రెసిడెంట్ అశోక్,దేవరాంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు జంగిలి శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీధర్,ఎమ్మార్పీఎస్ నాయకులు కొలుగురి సంతోష్,మంతెన మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ధ్వంసమైన రోడ్లను ఆయకట్టలను పరిశీలించిన ఎమ్మార్వో శ్రీకాంత్



**చేగుంట ఆగస్టు 29 నవభూమి:** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని పలు గ్రామాలలో గత రెండు రోజుల క్రితం నుండి భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా పలు గ్రామాలలో రోడ్లు మరియు చెరువు కట్టలు కుంటకట్టలు తెగిపోయిన వాటిని పరిశీలించిన చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరియు వర్షాలు కురుస్తున్న సమయంలో బయటకు రాకుండా ఉండాలని కోరారు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న తాండాలు మరియు ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లే విధంగా చూడాలని తెలిపారు అదే విధంగా రైతులు పొలాల వద్దకు వెళ్లి కరెంటు తీగలు ముట్ట వద్దని తెలిపారు ఇబ్రహీంపూర్ నుండి బోనాల వెళ్లే రహదారిలో బంజరల వద్ద రోడ్డు వరద బీభత్సానికి కొట్టుకపోవడాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్ ఆర్ఐ జయ భారత్ రెడ్డి ఆ సర్వేయర్ రవీందర్ ఇరిగేషన్ ఎఇ మమత వివిధ గ్రామాల ప్రజలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ





**జనగామ నవభూమి ప్రతినిధి :** హన్మకొండలోని చారిత్రక,మైన వేయి స్తంభాల ఆలయంలో వినాయక చవితి వేడుకలు బుధవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈవేడుకల కు స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం.కావ్య ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న ఎంపీ డా.కడియం కావ్యకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణమంతా గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలతో మార్మోగింది. అనంతరం మీడియాతో ఎంపీ మాట్లాడుతూ, ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ప్రగతికి, లక్ష్యాలకు ఎలాంటి విఘ్నాలు కలుగకుండా గణపతి అనుగ్రహించాలని కోరుకున్నట్లు తెలిపారు. చారిత్రక వేయిస్తంభాల ఆలయఅభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. త్వరలోనే కేంద్ర మంత్రిని కలిసి నిధుల మంజూరుకు విజ్ఞప్తి చేస్తానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో వరంగల్అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలియజేశారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో వరంగల్ ఆలయాలు పర్యాటక ప్రదేశాలు రహదారులు విద్యావైద్యరంగాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ తెలియజేశారు. అనంతరం నిర్వహించిన గణపతి పల్లకి సేవలో ఎంపీ పాల్గొని స్వయంగా పల్లకి మోసారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## రైతులు బాగుంటేనే దేశంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి

**జనగామ నవభూమి ప్రతినిధి:** రైతులు బాగుంటేనే దేశంలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతారనిజనగామవ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బసుక శివరాజ్ యాదవ్ అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అధ్యక్షతన మార్కెట్ యార్డులో పనిచేస్తున హమీలి కార్మికులు, దాడువాయిలు, స్వీపర్ లకు కలిపి మొత్తం 326 మందికి బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వ హించడంజరిగింది. ఈసందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ మార్కెట్ కమిటీ పక్షాన నిరంతరం మార్కెట్ అభివృద్ధి కోసం అందరం కలిసి పని చేయాలని కోరారు. అదే విధంగా మార్కెట్లో పని చేసే ప్రతి హమీలికార్మికులు, దాడువాయిలుస్వీపర్లకు ప్రభుత్వం వ్యాపారుల తరుపున అన్ని విధాల సహాయ సహకారాలు నిరంతరం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చి. హెచ్. రాజారెడ్డి,రైతు సంఘం రాష్ట్రనాయకులు మోకు కనకా రెడ్డి, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జీవన్ కుమార్,సూపర్వైజర్ శ్రీనివాస్ ఏఎంసీ డైరెక్టర్లు బానోతు బన్సి నాయక్,బోట్ల నర్సింగరావు, నీలం మోహన్, ఆర్తి అసోసియేషన్ అధ్యక్షులు మాశెట్టి వెంకన్న, దాడివాయి సంఘం నాయకులు మధు,రాజు, హమాలీ సంఘం అధ్యక్షులు గుండెల్లి రాజు, రైతు సంఘం నాయకులు బీరయ్య, హమీలి నాయకులు బుడిగే వీరస్వామి, ముమెళ్ళ ఐలయ్య, రాజబోయిన యాకయ్య, ఇంగోల మల్లేష్,మెరుగు ఆంజనేయులు మరియు ఏఎంసీ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.




## కాటారం మండలంలో
# ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

















**కాటారం,ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలో సుమారుగా అన్ని గ్రామాలలో ప్రతి వాడలో బుధవారం రోజున వినాయకుని భారీ విగ్రహాలు ప్రతిష్టించి గణపతి నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుపుతున్నారు. తేది.27/08/2025 బుధవారం నుండి తేది.04/09/2025 గురువారం వరకు గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించ నున్నట్లు మండపాల నిర్వాహకులు తెలిపారు. మండపాల వద్ద ప్రతి రోజు ఉదయం,సాయంత్రం స్వామి వారిని ప్రత్యేక పూజలు,కుంకుమ పూజలు,సరస్వతి పూజలు,హెూమాలు,మహా అన్నదానాలు,నృత్యాలు,ఏకాహం భజన కార్య క్రమాలు,ఆర్కెస్ట్రా ప్రోగ్రాం లు తదితర కార్యక్రమాలతో ఈ తొమ్మిది రాత్రులు గణపతి మండపాల వద్ద సందడి నెలకోనసుంది. ఎంతో భక్తి శ్రద్ధలతో గ్రామ ప్రజలు,భక్తులు గణపతి పూజ లో పాల్గొంటున్నారు. కాటారంలో భక్తాంజనేయ స్వామి దేవాలయంలో,ముదిరాజ్ కులస్థుల ఆధ్వర్యంలో,ఆధర్శనగర్ కాలనీలో,రెడ్డి గాండ్ల కులస్థుల ఆధ్వర్యంలో,చింతకాని క్రాస్ రోడ్ లోని భక్తుల ఆధ్వర్యంలో,శ్రీ లక్ష్మీ దేవర ఆలయంలో,ఎర్రగుంటపల్లి గ్రామంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గుర్రాల రమేష్ ఇంటి వద్ద,మండల కేంద్రంలోని బృందావన్ కాంప్లెక్స్ లో,ధన్వాడ లోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో,బొప్పారం గ్రామం లోని రామాలయంలో,చిధినపల్లి హనుమాన్ టెంపుల్ లో,చింతకాని శ్రీ చెన్న కేశవ స్వామి దేవాలయంలో,ఓడిపిలవంచ ఆంజనేయ స్వామి ఆలయంలో ఇలా ప్రతి ఊరిలో,ప్రతి వాడలో గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. గణపతి నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరుపు కునేందుకు మండలం లోని ప్రజలు,యువకులు సిద్ధమయ్యారు. గ్రామాల్లో వాడ వాడలా గణనాథుడి మండపాలు ఏర్పాటు చేశారు. సర్వ విఘ్నాలను తొలగించే వినాయకుడు భక్తుల నుంచి పూజలందుకోనున్నాడు. ప్రతీ సంవత్సరం భాద్రపద మాసం శుక్లపక్ష చవితి రోజున దేశవ్యాప్తంగా ఈ పండగను అంగరంగ వైభవంగా ప్రజలు జరుపుకొంటారు. తొమ్మిది నుంచి పదకొండు రోజుల పాటు గణేశ్ ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఆది దంపతుల(శివ, పార్వతులు) మొదటి కుమారుడ్కెన గణపతిని పూజించనిదే ఏ పనీ ప్రారంభించరు. వినాయక చవితి హిందువులకు తొలి పండుగ. భాద్రపద శుద్ధ చవితి రోజే గణనాథుడు పుట్టాడని పురాణాలు చెబుతున్నాయి. గణేషుడి ఆవిర్భావ గాథలు పురాణాల్లో రకరకాలుగా చెప్పబడ్డాయి. శివ పురాణం ప్రకారం..ఒకసారి పార్వతీదేవి స్నానం చేయడానికి శరీరానికి నలుగు పండిని రాసుకుంది. మిగిలిన నలుగు పండిని ఓ బొమ్మను తయారు చేసి దాని ప్రాణం పోసింది. అతనిని ద్వారం దగ్గర కాపలాగా పెట్టింది. శివుడు లోపలికి వెళ్తుండగా ద్వారం దగ్గర బాలుడు అడ్డుకున్నాడు. ఇద్దరి మధ్య యుద్ధం జరిగింది. ఆగ్రహంతో శివుడు ఆ బాలుడి తలను త్రిశూలంతో నరికివేశాడు. తల తెగిపడి ఉన్న బాలుడిని చూసి పార్వతీ దేవి కన్నీరు మున్నీరైంది. పార్వతి దేవి బాధను చూడ లేక పోయిన శివుడు.. ఒక ఏనుగు తలను తీసుకొచ్చి అతికించి ప్రాణం పోశాడు. అతనికి గజాననుడు అని పేరు పెట్టాడు. తన కారణంగా ఆ బాలుడు వికార రూపాన్ని పొందాడని గజాననుడికి తొలిపూజ అందుకునేలా శివుడు వరమిచ్చాడు. దీంతో ప్రతీయేడాది భాద్రపద మాసంలో తొలి పూజను గణేశుడు అందుకుంటున్నాడు.

## ఎంఇఓలు తరచూ తనిఖీలు చేయాలి



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 28:-** మండల విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పాఠశాలల సందర్శనలను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఎంఈఓలు పాఠశాలలను సందర్శించడంతో పాటు,విద్యార్థులలో విద్యా సామర్థ్యాలు పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. పాఠశాలల తనిఖీ తోపాటు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, పాఠశాలలకు మంజూరైన పనుల పురోగతి, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. కొన్ని పాఠశాలల్లో విద్యాబోధన చాలా బాగుందని, జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మంచి విద్యానందించేందుకు కృషి చేయాలని,వెనుకబడిన పాఠశాలల్లో పురోగతి తీసుకురావాలన్నారు. విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. తాను పాఠశాలల సందర్శన సందర్భంగా ఆయా అంశాలలో విద్యార్థుల విషయ పరిజ్ఞానాన్ని పరీక్షించడం జరుగుతున్నదని ,అదేవిధంగా ఎంఈఓలు సైతం పాఠశాలలను సందర్శించి వారి సబ్జెక్టు నాలెడ్జిని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. డిఇఓ బి.బిక్షపతి, ఎంఈఓ లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ప్రతి జిల్లా కేంద్రంలోనూ తెలుగు అకాడమీ శాఖలను ఏర్పాటు చేయాలి



**బాపట్ల - నవభూమి :** సుదీర్ఘ పోరాటాల అనంతరం తెలుగుకు ప్రాచీన భాష హెూదా దక్కినప్పటికీ ఆ గౌరవాన్ని నిలుపుకోవడం క్లిష్టతరంగా మారిందని, ఆంగ్ల భాషా వ్యామోహమే అందుకు ప్రధాన కారణమని బాపట్ల జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు, రచయిత తిమ్మన శ్యామ్ సుందర్ అన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆవిర్భవించేందుకు దోహదపడిన తెలుగు భాష మనుగడ ప్రశ్నార్థకంగా మారకముందే భాషాభిమానాన్ని పెంపొందించేందుకు క్షేత్రస్థాయిలో కృషి జరగాలని ఆయన కోరారు. పీజీ స్థాయి వరకు తెలుగును ఒక ఖచ్చితమైన పాఠ్యాంశంగా చేరిన నాడే మార్పుకు అవకాశం ఉంటుందని, నేటి తరం విద్యార్థులకు తెలుగు పుస్తక పుస్తకాల పట్ల ఆసక్తి లేకపోవడంతో తెలుగులో తప్పులు లేకుండా చదవలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలోనూ తెలుగు అకాడమీ శాఖలను ఏర్పాటు చేసి మాతృభాష ఆవశ్యకత పట్ల అవగాహన కల్పిస్తే ఈ సమస్య కొంతవరకు పరిష్కారం అవుతుందన్నారు. ముఖ్యంగా తెలుగు తల్లికి జన్మస్థానమైన బాపట్లలో అకాడమీ తొలి శాఖను ఏర్పరచాలని విజ్ఞప్తి చేశారు. తొలి తెలుగు భాషా మూలాలు కలిగిన బాపట్ల జిల్లా కేంద్రంలో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, అనువాద రచనల ప్రచురణ, గ్రంథాలయాల అభివృద్ధితోపాటు బాల సాహిత్యాన్ని వెలువరించడం ద్వారా భాషను పరిరక్షించుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు.

## ఫార్మసీ విద్యార్థుల సర్టిఫికెట్లు ఇచ్చేయాలి


### మానవహక్కుల కమిషన్ ఛైర్మన్ షమీమ్ అఖ్తర్

**మిర్యాలగూడ నవభూమి** తెలంగాణ మానవ హక్కుల సంఘం చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో28న వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, నల్గొండ విద్యాసంస్థలోని 9 మంది బి.ఫార్మసీ విద్యార్థులు దాఖలు చేసిన ఫిర్యాదుపై (హెచ్ఆర్సి నంబర్. 4897 అఫ్ 2025) విచారణ చేపట్టారు. విద్యార్థులు సమర్పించిన ఫిర్యాదులో కళాశాల యాజమాన్యం ప్రభుత్వం నుండి ఫీజు రీయింబర్స్మెంట్ రావలసి ఉందనే కారణంతో విద్యార్థుల ఒరిజినల్ స్టడీ సర్టిఫికెట్లు అక్రమంగా నిలిపివేస్తున్నారని ఆరోపించారు. స్టడీ సర్టిఫికెట్లను నిలిపివేయడం విద్యార్థుల రాజ్యాంగ, మానవ హక్కులను ఉల్లంఘించిదని పేర్కొంటూ మానవ హక్కుల రక్షణ చట్టం 1993లోని సెక్షన్ 18(సి) కింద ఉన్న అధికారాలను వినియోగించి, సంబంధిత కళాశాల చైర్మన్, ప్రిన్సిపాల్ తక్షణమే విద్యార్థుల ఒరిజినల్ స్టడీ సర్టిఫికెట్లు తిరిగి ఇవ్వడమే కాక, ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్లు (టీసీలు) జారీ చేయాలని కమిషన్ సిఫార్సు చేసింది. అలాగే కళాశాల చైర్మన్, ప్రిన్సిపాల్ లను వ్యక్తిగతంగా సెప్టెంబర్ 2న కమిషన్ ముందు హాజరుకావాలని ఆదేశిస్తూ ఉత్తర్వుల ప్రతిని నల్గొండ జిల్లా కలెక్టర్, తెలంగాణ ఉన్నత విద్యా మండలికి వారికి తక్షణ చర్య కోసం పంపించారు.

## వాడు వాడలా ఘనంగా వినాయక చవితి వేడుకలు

### మేడాపురంలో కొలువుతీరిన 30 వినాయక విగ్రహాలు

**చెన్నేకొత్తపల్లి ఆగస్టు 28 నవభూమి:** రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని రామగిరి చెన్నై కొత్తపల్లి కనగాన పల్లి మండలాల గ్రామాలలో మంగళవారం గణనాథలు కొలుపు తీరారు గ్రామాలలో వీధి వీధినా వినాయక విగ్రహాలు వెలిశాయి గ్రామాలలో మండపాలను ఏర్పాటు చేసి విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాలలో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి కాయ కర్పూరాలు సమర్పించుకున్నారు సికేపల్లి మండలంలోని మేడాపురం మేజర్ పంచాయతీ గ్రామంలోని వీధులలోల దాదాపు 30 దాకా మండపంలో ఏర్పాటు చేసి అందులో గణనాథులను ఏర్పాటు చేశారు .ఇందులో భాగంగా రామగిరి మండలంలోని వెంకటాపురం గ్రామంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తన స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలిసిస్వామి వారి ప్రత్యేక పూజలు నిర్వహించారు .నియోజకవర్గం వ్యాప్తంగా సాయంత్రం ఏడు గంటలకు స్వామి వారి మంటపాల వద్ద నిర్వాహకులు అన్న ప్రసాదాలు భక్తులకు అందజేశారు బుధవారం రాత్రి స్వామి వారి భక్తి గీతాలు ఆలపిస్తూ భజనలు చేశారు యువకులు సాంస్కృతి కార్యక్రమాలు చేపట్టారు గురువారం కూడా యధా ప్రకారం మండపాల వద్ద ఉదయం తీర్థ ప్రసాదాలు అల్పాహారాలను భక్తులకు పంచిపెట్టారు సాయంత్రం భక్తులకు అన్న ప్రసాదాలను అందజేశారు అనంతరం భజనలు కోలాటం వంటి కార్యక్రమాలను యువకులు చిన్నారులు పాటల డాన్సులు చేశారు ఈ కార్యక్రమంలో తలకించేందుకు మండపాల వద్దకు మహిళలు యువకులు పెద్ద ఎత్తున వచ్చి కార్యక్రమాలను తిలకించారు.



## ఆదర్శనగర్ గణపతి మండపం వద్ద మహా అన్నదానం

### ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల



**కాటారం,ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ నగర్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు బుధవారం రోజున అంగరంగ వైభవంగా ప్రారంభించారు. అందులో భాగంగా రెండోవ రోజు గురువారం రోజున ఆదర్శ నగర్ కు చెందిన ముస్కుల శ్రీలత - సురేందర్ రెడ్డి దంపతులు మహా అన్నప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల తో పాటు కాలనీ లోని మహిళల అంతా కలిసి స్వయంగా వంటలు చేసి అన్నదాన కార్యక్రమంనిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాలనీ ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఐత ప్రభాకర్ రెడ్డి,బండం బాపురెడ్డి, పెనుగొండ బాపు,గద్దె రాంరెడ్డి,చీర్ల ఎల్లారెడ్డి,మడక లచ్చి రెడ్డి,చీర్ల లక్ష్మారెడ్డి,ఆత్మకూరి కుమార్ యాదవ్,సింగిరెడ్డి మదూకర్ రెడ్డి,ఎడ్ల సతీష్, దుంపల నవీన్,సాయి రెడ్డి,మనోహర్ రెడ్డి,ఐత రాధికా రెడ్డి,బండం లక్ష్మి,పెనుగొండ శంకరమ్మ, సునీత,చీర్ల లక్ష్మి, కంకణాల లక్ష్మి,పెద్దపల్లి శ్వేతా, సునీత,మౌనిక,శ్వేతా, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన సాంకేతిక కేంద్రం కోర్సులతో బంగారు భవిష్యత్తు

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల





**కాటారం,ఆగస్టు 28 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో గల ఆరు కోర్సులలో ప్రవేశాలు పొంది కోర్సు పూర్తి చేసిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కాటారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య అన్నారు. గురువారం రోజు సెంటర్ ను సందర్శించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఐటిఐ ప్రిన్సిపల్ మరియు సిబ్బందితో సమావేశమై కోర్స్ వివరాలు,ఖాళీ సీట్ల అంశాలపై చర్చించారు. రెండు రోజుల్లో పూర్తిస్థాయి అడ్మిషన్లు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ మారుమూల గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన ధ్యేయంగా మంత్రి శ్రీధర్ బాబు ఏటీసీ టెక్నాలజీ కోర్సులను అందుబాటులోకి తేవడం జరిగిందని,పదవ తరగతి,ఇంటర్మీడియట్ పూర్తయిన యువతీ యువకులంతా ఈ సదవకాశాన్ని వినియోగించుకొని,ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని కోరారు. కోర్సు పూర్తయిన వెంటనే 40 వేల వేతనంతో ఉపాధి కలిగేలా మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారని అన్నారు.

## 30న నిరుద్యోగ యువతి యువకులకు జాబ్ మేళా



**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(28)** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధికల్పనాశాఖ ఈనెల30 (శనివారం) నాడు జాబ్ మేళా నిర్వహించబడునని జిల్లా అధికారిణి సాహితీ తెలిపారు. ఈదిగువ తెలుపబడిన అపోలో ఫార్మసీ హైదారాబాద్ కంపెనీలో placement ప్లేస్ మెంట్ కొరకు ఇంటర్వ్యూలుజరగుతాయన్నారు అర్హత ఆసక్తి గల జనగామ జిల్లా ఉమ్మడి వరంగల్ నిరుద్యోగ యువతీయువకులుబయోడాటా రెస్యూములతో పాటు విద్యార్హత సర్టిఫికట్స్,జిరాక్స్ కాపిలతో ఉదయం10.30గం.లకు ఈనెల 30(శనివారం)రోజున జరిగే జాబ్ మేళాకు హాజరు కావలసిందిగా జిల్లా ఉపాధి కల్పనా అధికారిణి సాహితి కోరుతున్నారు వివరాల కొరకు జె.గీత,సీనియర్ అసిస్టెంట్, ఫోన్ 7995430401అనేనంబర్ను సంప్రదించగలరని స్థలం:కలెక్టరేట్ కార్యాలయంలోని సముదాయ సమావేశ గదినెంబర్ (8)లో ఇంటర్వ్యూకు హాజరు కావాల్సిందిగా తెలిపారు

## జిల్లాకు రెస్క్యూ బోట్ కేటాయింపు

### అగ్నిమాపక కేంద్రానికి మాజీ ఉప ముఖ్యమంత్రి అందజేత

**జనగామ నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం జనగామజిల్లాకు కేటాయించిన ఎస్డిఆర్ఎఫ్ రెస్క్యూ బోట్ను ఐఎస్యుజడ్ఈ వాహనాన్ని కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో అగ్నిమాపకశాఖకు మాజీఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం.శ్రీహరి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సమక్షంలో అందించారు. ఈసంద ర్భంగా ఫైర్ అధికారులు బోటు వినియోగాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శింపజేసి తెలిపారు. భారీ వర్షాలకు వరదనీటిలో చిక్కుకుని ప్రమాదవశాత్తుచెరువుల్లో జరిగే ప్రమాదాలలో ప్రజలను కాపాడా డానికి ఈబోట్లనువినియోగించుకో నున్నారని తెలిపారు. ఈకార్య క్రమంలోఅదనపుకలెక్టర్ రెవెన్యూ బెన్షా లోమ్, జిల్లా ఫైర్ ఆఫీసర్ బి రేమండ్ బాబు,స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి సాయికుమార్, లీడింగ్ ఫైర్ మాన్ ఈ.ప్రభాకర్, డ్రైవర్స్ ఎస్ కే. రఫీ, జె. కోటేశ్వర బాబు, ఫైర్ మెన్స్ బి. కరుణాకర్, ఎం. కనక మల్లేశం,ఎల్.ఐలయ్య, బి.బాలకృష్ణ పాల్గొన్నారు.

